AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
మంగళవారం 11, మార్చి 2025 | సంపుటి : 15 సంచిక : 142 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్




## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ
# కోర్టు సంచలన తీర్పు



- సుభాష్‌శర్మకు ఉరిశిక్ష..
- మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

2 లో..

## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో
# ఏం నడుస్తలేదు



- ఆయన వల్లే కోవర్టుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం..
- బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్

2 లో..



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట, అక్షిత ప్రతినిధి :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతి లో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## కేసీఆర్‌ను..నేనే
# గద్దె దింపాను

- ఆయనకు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు
- తెలంగాణ కోసం ఎన్నిసార్లూ అయినా ఢిల్లీకి వెళ్తా
- పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2 లో..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు.



## తెలంగాణలో కచ్చితంగా
# ఉప ఎన్నికలు



- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం
- మాజీమంత్రి కేటీఆర్

2

## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.



2 లో

## నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

- రాజకీయంగా ఫైట్ చేస్తా
- త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి

తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు.



## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్దతి ఉంటుంది

- ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి

2

## మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు



నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు

4

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల
# కోసం నామినేషన్

- నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు
- సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు
- బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్

ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు.

3



# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

## ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్

## గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దామనుకున్నాం..

## బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్‌ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

## రాజకీయంగా ఫైట్ చేస్తా

## త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తాను సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లో ఫైట్ చేస్తానని.. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో ఆయన వెల్లడించారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి అతనే జగ్గారెడ్డి అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉంది అని చెప్పారన్నారు. 'ఆ కథలో మీ పాత్ర ఉందని అన్నారు. ఆ సినిమాలో నటిస్తా అని చెప్పాను. ఈ కథలో నా ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుంది. ఈ ఉగాదికి సినిమా కథ విని.. వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తాం. పీసీసీ, సీఎం అనుమతి తీసుకొని నటిస్తాను' అని వెల్లడించారు. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేశారు జగ్గారెడ్డి. అదే 'జగ్గారెడ్డి...వార్ ఆఫ్ లవ్' అనే టైటిల్‌ను ఖారారు చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక చూసి మైండ్ బ్లాక్ అయిందన్నారు. తాను రాజకీయంగా షాక్‌లో ఉన్నట్లు తెలిపారు. తన షాక్‌కు కాలం సమాధానం చెబుతుందన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు జట్టి కుసుమ అని తెలిపారు. అనుకోకుండా ఢిల్లీకి తెలంగాణ నుంచి నేతలు రాలేదన్నారు. 2017లో రాహుల్ గాంధీ సంగారెడ్డి సభను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి కష్టాలు పరిణామాలు చెప్పాలని అనుకున్నానని.. దానిపై రాహుల్ గాంధీని కలిసేందుకు ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. రాహుల్ గాంధీని సమయం అడిగానని అన్నారు. కుసుమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డిప్యూటీసీఎ భట్టి విక్రమార్కకు చెప్పానన్నారు. తాను ఢిల్లీకి వచ్చి కుసుమ అంశం మాట్లాడాలని అనుకున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశాన్ని ముందే చెప్పినట్లు తెలిపారు. తాను ఢిల్లీకి వచ్చినప్పుడు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్ లేరని జగ్గారెడ్డి వెల్లడించారు.

# తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు

## అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

## అబద్ధాలతో పాలనను సాగించలేం

## ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం

## మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు.

# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

## సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

నల్గొండ అక్షిత ప్రతినిధి :

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# కేసీఆర్‌ను..నేనే గద్దె దింపాను

## ఆయనకు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు

## కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తా లేదు

## తెలంగాణ కోసం ఎన్నిసార్లు అయినా ఢిల్లీకి వెళ్తా

## పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

## చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్‌ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

## నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్భంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

## ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి


హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.

# శంకర్ కు శుభాకాంక్షల వెల్లువ

## సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, మార్చి 10 అక్షిత ప్రతినిధి :



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి కేతావత్ శంకర్ నాయక్ నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ నాయకులు గాయం ఊపెందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

## వరంగల్ కొత్త పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 %ఇ%7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ర%ఝ% నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా అంబర్ కిషోర్‌ర%ఝ% నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## ఇన్సపైరింగ్ ఉమెన్ 2025 అవార్డు కైవసం చేసుకున్న గురుదక్షిణ ధనలక్ష్మి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వి ఫర్ ఉమెన్ సొసైటీ వారు నిర్వహించినటువంటి ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ డాక్టర్ ప్రతిభా లక్ష్మీ కోటి ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆల్ ముని హాల్ లో ఘనంగా ఏర్పాటు చేశారు గురుదక్షిణ ఎన్,జీ,ఓ స్థాపించి ధనలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా అన్నదానం కార్యక్రమంలో అలుపెరుగని కృషి అందిస్తున్న సేవలను గుర్తించి ఎన్నో అవాంతరాలు అడ్డంకులు ఎదురైనప్పటికీ శారీరక శ్రమకోర్చి వేయప్రయాసలను లెక్కచేయక పట్టుదలతో చేస్తే ఏదైనా సాధ్యమే అని అనేకమంది మన్ననలను పొందుతూ నిత్యాన్నదానంలో వేల మందికి ఆహార అందిస్తున్న సంస్థగా నిలిచారనీ ప్రతిభ లక్ష్మి ని ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఒక మనిషి పరోపకరిగాఉండాలని ఈరోజు వందల మందికి నిత్యాన్నదాన సేవలను అందించే స్థితికి ఎదిగిన ధనలక్ష్మి ని ఇన్స్పైరింగ్గా తీసుకొని మిగతా మహిళలు ఎదగాలని ఈ అవార్డు కు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్వాహకులు డా, ప్రతిభలక్ష్మి ఈ కార్యక్రమంలో డా, రజినిప్రియ ఐఏఎస్ ఆఫీసర్ ఎంబి చౌదరి, డా, విజయలక్ష్మి డా, అన్నపూర్ణ చేతులమీదగా అవార్డు బహుకరించడం జరిగింది డా,మదన్ మోహన్ డా, గీత పాల్గొన్నారు.

## ఏఎస్ఐ పల్లె కిషోర్ కుమార్ కు డాక్టరేట్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

జిల్లా ఎస్పీ కార్యాలయం ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పల్లె కిషోర్ కుమార్ కు చెన్నై కు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి రెండవసారి డాక్టరేట్ అందించింది. తబలా కళాకారుడుగా మరియు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు డాక్టరేట్ ను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, కే వెంకటేషన్ అందజేశారు ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ డాక్టరేట్ తో తన బాధ్యతలు పెరిగాయి అన్నారు పల్లె కిషోర్ కుమార్ కు రెండవసారి రెండవసారి డాక్టరేట్ రావడంతో తన మిత్రులు మరియు తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెస్ట్ ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి గ ఎస్.కె. పర్వీన్



**ాకోదాడ అక్షిత ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎస్.కె.పర్విన్ ను బెస్ట్ ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి గా ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు మెప్మా విభాగంలో 7 వ వార్డు బాలాజినగర్ నందు ఉన్న పొదుపు సంఘాలను నెంబర్ వన్ స్థానంలో నడుపుతున్నందుకుగాను బెస్ట్ యస్ యల్ యఫ్ ఆర్ పి గా ఎన్నిక చేయడం జరిగిందని వారు తెలిపారు సన్మాన గ్రహీత ఫర్విన్ మాట్లాడుతూ గతంలో కూడా ఎన్నోసార్లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని అనేక సేవలందించి సంఘాన్ని బలోపేతం చేసి సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేసినందుకు బెస్ట్ ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి గా ప్రకటించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు జిల్లా అధికారి పిడి రేణుక కు మున్సిపల్ కమిషనర్ రమాదేవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు



# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల పై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (73) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.అడవికేశవాపూర్ గ్రామం, జనగామ మండలానికి చెందిన ఎం. సోమయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి, తన నాలుగు ఎకరాల భూమి ధరణి కారణంగా వేరే వారి పేరు మీద నమోదు అయింది. కావున తన పేరు మీదకు నమోదు చేయుట కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.దేవరుప్పుల గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన గోలి సోమ రెడ్డి, తన వారసత్వ భూమి సర్వే నంబర్ 525/%దీ%, 530, 531, 526, 527ల పట్టా మార్పిడి కొరకు దరఖాస్తు చేసియున్నారు. యశ్వంతాపురం గ్రామం, జనగామ మండలానికి చెందిన శెట్టి కార్తీక్, తన సర్వే నంబర్ 201 భూమిలో పక్క రైతు ఆక్రమించుకోగా, అతడు ఆక్రమించుకున్న నా భూమిని ఇప్పించగలరని అర్జీ ద్వారా కోరారు. జనగామకు చెందిన కొన్యాల లక్ష్మా రెడ్డి, తన పది గుంటల భూమికి సంబంధించి ధరణి పోర్టల్ లో గల టీఎం15 మాడ్యూల్ లోని దరఖాస్తు నంబర్ లను నిలిపివేయుట కోసం వినతిపత్రం సమర్పించనైనది .వంగాలపల్లి గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన అరూరి. స్వామి, సర్వే నంబర్ 143/110 లో గల తన భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తును సమర్పించినారు.ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీవో గోపీరాం, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఏఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల్లోనే మెరుగైన విద్య

## కెఎన్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ విద్యాసంస్థలు సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయని, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వేరువేరుగా ఉన్న విద్యార్థులకు గుణాత్మక, మెరుగైన విద్యను అందించడానికి కావాల్సిన అవకశాలను ప్రభుత్వ కళాశాలలు కలిగి ఉన్నాయి కనుక విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కెఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల ప్రచార నిమిత్తం గోడపత్రికను, కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కళాశాలలో శిక్షణ పొందిన అధ్యాపకులతో పాటు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబులు, మంచి నీటి సౌకర్యం కొరకు ఆర్ఓ ప్లాంటు, పారిశుద్ధ్యం, ఇతర సాంకేతిక వసతులు కలిగి ఉన్నాయని తెలిపారు.

**నూతన భవనం, ల్యాబుల నిర్మాణం,**

ఈ సంవత్సరం సుమారు ఐదు కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణం జరగడమే కాక ల్యాబులను విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సమాజం పట్ల, విలువల పట్ల, సమానత్వం, వ్యక్తిత్వ వికాసం మరియు మానవ హక్కుల మీద అవగాహన పెరిగేలా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

**పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు**

కళాశాలలో విద్యార్థులకు రెగ్యులర్ తరగతుల అనంతరం పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, స్కిల్ బిల్డి%శి%గ్ అండ్ ట్రైనింగ్ (ఎస్బిటీ) అనేపేరుతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వం, సామాజిక బాధ్యతలు వంటి అంశాలపై బహుముఖ ప్రజ్ఞ పెరిగే విధంగా తరగతులు నిర్వహింప బడుతున్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

**నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు**

**సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు**

**బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్**

**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010–2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# మీడియాలో సృజన స్వేచ్ఛ, సభ్యతా విలువలు

**ఎ.పి, తెలంగాణ రాష్ట్రాలలో సోషల్ మీడియా ద్వారా వివిధ పార్టీల ప్రతినిధులు, నాయకులు చేసిన వ్యాఖ్యానాలు, ప్రయోగించిన బూతు పురాణాలపై ఎడతెగని వివాదాలు నడుస్తున్నాయి. కేసులూ అరెస్టులూ ఎలా వున్నా ఆ ధోరణులు మాత్రం మారడం లేదు. సినీ మీడియా రంగాల్లో ఎప్పుడూ ముందుండే వాళ్లు సోషల్ మీడియాను కూడా వ్యాపార మార్గంలో మళ్లించి అనేక అవాంఛనీయ ధోరణులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో అసలు మీడియా, సోషల్ మీడియా ప్రయోజనాలు ప్రజా కోణం మరుగున పడిపోతున్నాయి. జాతీయ స్థాయిలో మీడియా స్వేచ్ఛ గురించిన పోరాటంతో సంబంధం లేని రాజకీయ తగాదాగా ఇది మారిపోయినట్టు కనిపిస్తుంది గానీ నిజానికి అదే కీలకమైన కోణం.**



75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మీకు ప్రాథమిక హక్కులంటే ఏమిటో తలకెక్కలేదని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందంటే ఇదెంత తీవ్రమైన పోరాటంగా వుందో అర్థమవుతుంది.ఇమ్రాన్ ప్రతాప్ గర్హి రాజ్యసభ సభ్యుడు. కాంగ్రెస్ తరపున ఎన్నికైన ఈయన ఉర్దూ భాషా కవి, అవార్డు గ్రహీత కూడా. కాంగ్రెస్‌లో చేరిన కొద్ది కాలంలోనే ఆయనను ప్రమోట్ చేసి ఎంపీగానూ మైనార్టీ సెల్ చైర్మన్‌గానూ నియమించారు. కవి సమ్మేళనాల్లో ఆయన కవితలు బాగా ఆకర్షిస్తుంటాయట. ఇటీవల ఆయన జామ్ నగర్‌లో సామూహిక వివాహాలకు హాజరైన సందర్భంలో చదివిన కవిత వీడియో పోస్ట్ చేశాడు. 'ఏ ఖూన్‌కే ప్యాసే బాత్ సునో..' అంటూ. రక్త పిపాసులారా ఈ మాట వినండి అని దాని అర్థం. ఈ 46 సెకండ్ల పోస్టుకు బాగా స్పందన రావడమే గాక కింద ఇది మత రాజకీయాలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్య అన్నట్టు స్పందనలు కనిపించాయి. వెంటనే జామ్‌నగర్ పోలీసులు ఇది భిన్న మతాల మధ్య విద్వేషాలు పెంచేవిధంగా వుందంటూ కిషన్ నందా అనే వ్యక్తి నుంచి ఫిర్యాదు వచ్చిందని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రతాప్ గర్హి ఇది నిజానికి ప్రేమను పెంచేందుకు ఉద్దేశించిందని వివరిస్తూ తనపై కేసు కొట్టేయాలని అహ్మదాబాద్ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. ప్రఖ్యాత కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్‌దో లేక హబీబ్ జలీద్‌తో కావచ్చని చాట్ జిపిటతో సహా చెబుతున్నాయని సమాధానంలో తెలియజేశారు (వాస్తవానికి ఇది ఫైజ్ పాటగా సినిమాల్లో కూడా వాడారు). ఈ పాట ద్వారా తాను ప్రేమ, అహింస సందేశం ఇవ్వడానికి ప్రయత్నించానని కూడా పేర్కొన్నారు. తాను ఏదో నేరం చేసినట్టు ఎఫ్ఐఆర్ కూడా చెప్పడం లేదని ఆయన వాదించారు. అయితే ఈ పాటలో పదాలు వింటే రాజ్యాన్ని ఎదుర్కోమని చెప్పడం స్పష్టంగా అర్థమవుతుందని ప్రాసిక్యూషన్ వాదించింది. విచారణకు నిందితుడు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు వంత పలికింది. మొత్తానికి అహ్మదాబాద్ హైకోర్టు ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టుల ప్రభావం ఎంతటిదో తెలుసుగనక ఒక ఎంపీగా ప్రతాప్ గర్హి బాధ్యతగా వ్యవహరించాలని ఆయనకే సలహాలు ఇచ్చింది.ఈ దశలో తనపై పోలీసులు చర్య తీసుకోకుండా ఆపాలంటూ ప్రతాప్ గర్హి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కపిల్ సిబాల్ ఆయన తరపున వాదించగా జస్టిస్ అభరు ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఆయనపై కేసులో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గుజరాత్ పోలీసులను ఆదేశించింది. అంతకంటే కీలకంగా జస్టిస్ ఓకా చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఈ పాట మతానికి గానీ జాతికి గానీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. నిజానికి ఇది అహింసను బోధిస్తున్నది. మతంతో ఏ సంబంధం లేదు. ఏ విధంగానూ జాతి వ్యతిరేక చర్య కానేరదని పేర్కొంది. జస్టిస్ ఓకా మరో అడుగు ముందుకేసి కవిత్వాన్ని అర్థం చేసుకోలేకపోవడం పట్ల ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదే సమస్య. ఎవరికీ సృజనాత్మకత పట్ల గౌరవం లేదు. మీరు అన్యాయానికి గురైనా ప్రేమతో తట్టుకోండని ఆ పాట చెబుతుంది. రక్తదాహం తీరని వారు మా మాట వినాలని అంటున్నది. మేము న్యాయం కోసం చేసే పోరాటంపై మీరు అన్యాయంగా దాడి చేసినా మేము ప్రేమతోనే ఎదర్కొంటామని ప్రకటిస్తున్నది" అని ఆయన వివరించారు. హైకోర్టు ఈ అంశాలను గమనంలోకి తీసుకోకపోవడం బట్టి చూస్తే దేశం ఎటు పోతుందో తెలియడం లేదని కపిల్ సిబాల్ వ్యాఖ్యానించారు. దీనిపై కోపగించుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మనం హైకోర్టు మీద వ్యాఖ్యలు చేయొద్దని అడ్డుతగిలారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు హైకోర్టుపై స్పందించకుండానే పోలీసులకు మాత్రం చురకలు వేశారు. 'పోలీసులు కూడా కొంతైనా సున్నితత్వం చూపించాలి, చదివి అర్థం చేసుకోవాలి. రాజ్యాంగం ఆమోదించిన 75 ఏళ్ల తర్వాత కూడా మీ పోలీసులు భావప్రకటనా రీతులు, వ్యక్తీకరణలు తెలుసుకోవాలని హితం చెప్పారు. ఇది కూడా తుషార్ మెహతాకు నచ్చలేదు. పోలీసులు కవిత్వం ఆస్వాదించాలనడం మరీ అతిశయంగా వుంటుందని వ్యాఖ్యానించారు. ఇది ఫైజ్‌ది కాదు రోడ్డు పక్క చెట్టు కింద కవిత లాంటిదేనని దెప్పి పొడిచారు. అంతకుముందు న్యాయమూర్తి మాటల్లో మహాత్మా గాంధీ కూడా అన్యాయాన్ని ప్రేమతో ఎదుర్కోవాలన్నారని చెప్పినప్పుడు ఈ కవితను మరీ మహాత్ముడితో పోల్చవద్దని అభ్యంతరం చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీం కోర్టు తీర్పు వాయిదా వేసింది గానీ పోలీసులు పెట్టిన కేసు, హైకోర్టు సమర్థన, తుషార్ మెహతా అదే వాదించడం పరిస్థితికి అద్దం పడుతుంది.

**సెన్సార్ కాదు, క్రమబద్ధీకరణ**

సరిగ్గా ఈ కేసు విచారణ రోజునే సుప్రీంకోర్టులో యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ కీలక సూచనలు చేశారు. ఇవి నాణేనికి మరో వైపును కూడా చూపించాయి. అనేక సామాజిక అంశాలు చర్చకు పెట్టే అల్హాబాదియా ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు దుమారం రేపాయి. మీ తల్లిదండ్రుల శృంగారం పిల్లలు చూడటం దానిపై వారి భావనల గురించి రణవీర్ ఇటీవల ఒక షో లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైన తర్వాత ఆయన కార్యక్రమాలను నిలిపేస్తూ ఫిబ్రవరి 18న సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది. దానిపై రణవీర్ అరెస్టు చేయొద్దంటూనే ఆయన కార్యక్రమాలను నిలిపేసింది. ఈ నిలిపివేతను తొలగించాలంటూ ఆయన తరపున న్యాయవాది అభినవ్ చంద్రచూడ్ పిటిషన్ వేశారు. తన క్లయింట్ పైన 280 మంది ఆధారపడి వున్నారనీ, అతనేదో అపహాస్యం కోసం కావాలని అలా మాట్లాడలేదని సంజాయిషీ ఇచ్చారు. దానిపై జస్టిస్ సూర్యకాంత్ నిలిపివేత ఉత్తర్వులను సవరిస్తూ రణవీర్ షో కొనసాగించడానికి అనుమతించారు. అదే సమయంలో నైతికత హుందాతనం పాటించాలనీ, భారతీయ సమాజంలో సువ్యవస్థితమైన నైతిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవలని హితవు పలికారు. దారి తప్పి వ్యవహరించి ప్రాథమిక వాక్ స్వాతంత్ర్యంపై సెన్సార్‌షిప్‌ను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఇంటిల్లిపాదినీ నవ్వించగలిగేదే మంచి హాస్యమని, దుర్భాషలతో ఎవరికీ ఎబ్బెట్టు అనిపించకూడదనీ ఆదేశించిన జస్టిస్ సూర్యకాంత్ బాలివుడ్‌లో మనకు గొప్ప హాస్యనటులున్నారని ప్రశంసించారు. హాస్యం, అసభ్యత, వికృతానందం వీటి మధ్య తేడా పాటించాలన్నారు. ఇలాంటి వాటిని క్రమబద్ధం చేసేందుకు ఏదైనా యంత్రాంగాన్ని సూచించాలని తుషార్ మెహతాను కోరారు.

'

# ప్రణయ్ కేసు... చారిత్రాత్మక తీర్పు



ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ, స్థాయిలో సంచలనం సృష్టించిన పెరుమాళ్ల ప్రణయ్ కుమార్ కుల అహంకార హత్య కేసులో నల్లగొండ జిల్లా స్పెషల్ సెషన్స్ జడ్జీ ఫర్ %ూజ, ూ% అండ్ సెకండ్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పుతో సంచలనాన్ని సృష్టించింది. ఈ కేసులో 540 పేజీలకు పైబడిన తీర్పు వెల్లడించింది. ఏ2 కు మరణశిక్ష, %ూ%3 టూ %ూ%8 వరకు యావజ్జీవ కారాగార శిక్ష విధించడం జరిగింది.ఎట్టకేలకు ఆరు సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పడింది.ఈ తీర్పు కులాహంకారానికి చెంప దెబ్బగా భావించవచ్చు. చుండూరు, కారంచేడు దళితుల మారణ హోమం తర్వాత అతిపెద్ద సంచలనాన్ని సృష్టించిన కుల అహంకార హత్య కేసుగా ప్రణయ్ కేసును చూడవచ్చు. భారతదేశంలో వేలుండుకొని కొనసాగుతున్న నిచ్చెన మెట్ల కుల సమాజం ప్రజల మధ్య తీసుకు వచ్చిన చీలికలు, దెబ్బతీసిన మానవ సంబంధాలు, మరొకసారి ఈ ఘటనతో తెరుముకొచ్చాయి. అంతే సాంకేతికంగా ముందుకు పోతున్న సమాజం ఈ ఘటనతో ఉలిక్కిపడింది. సభ్య సమాజాన్ని ఈ ఘటన మేల్కొలిపింది.ఇది ఒక ఉత్కంఠతను లేపింది. మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు ఈ ఘటనలో స్పందించారు.

## కేసు పూర్వపరాలు

దళిత మాల సామాజిక వర్గానికి చెందిన ప్రణయ్ కుమార్ కాకతీయ కాన్సెప్ట్ స్కూల్లో పదవ తరగతి చదివే సమయంలో, అదే పాఠశాలలో 9వ తరగతి చదివే తిరునగరు మారుతీ రావు ఏకైక కుమార్తె అమృత వర్షిణితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం స్నేహంగా మారి ఒకరికొకరు మాట్లాడకుండా ఉండలేని స్థితిలోకి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న మారుతీ రావు తన కూతుర్ ని ఆ స్కూల్ నుంచి తీసి మరో ప్రైవేట్ స్కూల్లో చేర్పించారు. ఇంటర్మీడియట్ కోసం అమృత ను జూనియర్ కళాశాలలో చేర్పించారు. వీరి ప్రేమ విషయం తెలుసుకున్న మారుతీ రావు తన కూతురును ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం కళాశాలకు పంపకుండానే ఇంటి వద్దనే ఉంచి వార్షిక పరీక్షలు వ్రాయించాడు. ఇంజనీరింగ్ బాచుపల్లి లోని ఒక ప్రైవేట్ కళాశాలలో చేర్పించగా ప్రణయ్ కుమార్ కూడా ఘట్ కేసర్ లోని ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరినాడు. అదే క్రమంలో అమృత వర్షిని పెళ్లి చేసుకుందామని ప్రణయ్ ని ఒత్తిడి చేయడంతో జనవరి 30, 2018 లో వైశ్య సామాజిక వర్గానికి చెందిన తిరునగర్ అమృత వర్షిణిని హైదరాబాద్ లోని ఆర్య సమాజంలో కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. వీరిద్దరు స్వస్థలం మిర్యాలగూడ. ఆధిపత్య భావజాలాన్ని ఇనుమడింప చేసుకున్న అమృత తండ్రి మారుతీ రావుకి కులం అడ్డు వచ్చింది. తనకున్న ఆర్థిక ఆధిపత్యాన్ని ఉపయోగించి తక్కువ కులంకు చెందిన వ్యక్తి తన కూతురును వివాహం చేసుకున్నాడనే నెపంతో దళిత యువకుడైన పెరుమాళ్ళ ప్రణయ్ ని హత్య చేయించడానికి అనేక ప్రణాళికలు సిద్ధం చేసి పేరుమోసిన నేరస్థులకు సుఫారీ ఇచ్చాడు. ఈ హంతక ముఠా ప్రణయ్ ని చంపడానికి అనేకసార్లు రెక్కి నిర్వహించింది.గర్భవతి అయిన తన కూతురు గర్భాన్ని కూడా నీరుగార్చడానికి ఆమె చూయించుకునే డాక్టర్లను సైతం అంతర్గతంగా మారుతీరావు సంప్రదించాడు. ఆ ప్రయత్నం ఫలించక పోవడంతో ప్రణయ్ తన భార్యను వైద్య నిమిత్తం తీసుకొని చెక్ అప్ చేయించుకొని వెళ్తుండగా మాటుగాసిన కిరాయి హంతకులు మిర్యాలగూడలో ని ఒక ప్రైవేట్ హస్పిటల్ వద్ద పట్ట పగలు సెప్టెంబర్ 14, 2018న దారుణ హత్య చేసారు.

### పనిచేసిన ప్రజా ఉద్యమాల ప్రభావం

ఈ కులోన్మాధ హత్య జాతీయ మేధో సమాజాన్ని మరియు పౌర సమాజాన్ని తీవ్రంగా కలిచివేసింది.దళిత బహుజన సామాజిక వర్గాల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమాలు కదిలొచ్చాయి. ఇదే సందర్భంలో కొన్ని ఆధిపత్య శక్తులు, మతతత్వ శక్తులు ఈ కేసుకు తల్లిదండ్రుల ప్రేమను ఆపాదిస్తూ మారుతి రావుకు అనుకూలంగా ర్యాలీ చేయడంతో పాటు సామాజిక మాధ్యమాలలో హత్యను స్వాగతిస్తున్నామని వచ్చిన ప్రేలాపనలపై ఉద్యమాల ద్వారా ఈ సమాజం తిప్పికొట్టగలిగింది. కుల నిర్మూలన పోరాటాలు, కులాంతర వివాహాలు ప్రోత్సహించే సమాజం పెద్ద ఎత్తున స్పందించింది. ప్రణయ్ కుటుంబానికి పెద్ద ఎత్తున బాసటగా నిలబడింది.హత్య జరిగిన మిర్యాలగూడ ప్రాంతానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది కదం తొక్కి కులోన్మాధానికి వ్యతిరేకంగా నినదిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని ఉద్యమించారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో నిరసన కార్యక్రమాలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది.

### కొనసాగిన సమగ్రమైన దర్యాప్తు

సమాజం దృష్టి అంతా ఈ ఘటనపై పడడంతో మిగతా కేసుల లాగా కాకుండా పోలీస్ యంత్రాంగం ఈ కేసును ప్రత్యేకంగా తీసుకుంది.కుల అహంకార హత్యపై ప్రజా ఉద్యమాలు జాతీయ మీడియాలో సంచలనం రేకెత్తించడంతో సూపరిండెంట్ ఆఫ్ పోలీసు గా ఉన్న ఐపిఎస్ ఏ.వి రంగనాథ్ ఈ కేసును సవాల్ గా తీసుకొని పక్క రాష్ట్రాలలోని నిందితులను పట్టుకొచ్చి అరెస్ట్ చేశారు.పలు పలు రకాలుగా సమగ్రమైన దృష్టి కోణంతో నిజాయితీగా ఇన్వెస్టిగేషన్ చేశారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్(డి.ఎస్పీ) పి.శ్రీనివాస్ మరియు జిల్లా ఎస్పీ ఏ.వి రంగనాథ్ సమన్వయంతో సంఘటన జరిగిన అనంతరం దాదాపు 1200 పేజీల చార్జిషీట్ తో ను దాఖాలు చేశారు.102 మంది సాక్షులను విచారించి నమోదు చేసారు.ఈ కేసులో ఐపిఎస్ రంగనాథ్ అసిస్టెంట్ డైరెక్టర్ను టీంని ఏర్పాటు చేసుకొని ఓరల్ సైంటిఫిక్ ఎవిడెన్స్ సేకరించడంలో నిర్విరామమైన కృషి చేశారు. వారి టీంతో కలిసి అద్భుతమైన ఓరల్, డాక్యుమెంటరీ అండ్ సైంటిఫిక్ ఎవిడెన్స్ ను సేకరించారు. ఇందులో భాగంగా నింధితుల యొక్క మొబైల్ ఫోన్లను రిట్రైవ్ చేయడం, సంఘటన ప్రదేశంతో పాటు ఆయా లాడ్జిలలో వారు బస చేసిన సీసీ పుటేజిలను, ప్రణయ్ ని హత్య చేయడానికి రెక్కీ నిర్వహించిన ప్రదేశాల్లోని సిసి పుటేజీలను, వీడియో రికార్డింగ్ ఎవిడెన్స్ లను,కాల్ డేటాను,సిడిఆర్ ను, పోస్టుమార్టం రిపోర్టును, నింధితులు ఉపయోగించిన ఆయుధంపైన ఉన్న వేలిముద్రలను, హత్యా ప్రణాళికలో భాగంగా హైదరాబాదులోను, నల్లగొండలోనూ మిర్యాలగూడ లోను, వివిధ హోటలల్లోను బస చేసిన రికార్డులను పకడ్బందీగా సేకరించారు. దాదాపుగా 293 ఎగ్జిబిట్స్/డాక్యుమెంటరీ లను న్యాయస్థానం ముందు ఉంచగలిగారు.దీంతోపాటు హత్యకు ఉపయోగించిన 30 మెటీరియల్ ఆబ్జెక్ట్స్ కూడా పోలీసు వారు స్వాధీనం చేసుకొని న్యాయస్థానం ముంధు ఉంచారు.

### ప్రత్యేక చొరవ చూపిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

ఈ కేసును ప్రత్యేకమైన కేసుగా న్యాయస్థానం స్వీకరించింది. ఈ కేసులో ప్రథమ ముద్దాయి మారుతీరావు కేసును నీరు గార్చటానికి అన్ని అడ్డదారులు వెతికాడు. ఘటన జరిగిన ఏడాది కాలానికి ప్రణయ్ కుమార్ తండ్రి బాలస్వామి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ ఈ కేసుకు సంబంధించి డిసెంబర్ 2019లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ప్రముఖ న్యాయవాది దర్శనం నరసిహ్మను నియమించారు. అప్పటికే నిందితులు బెయిల్ పై వచ్చి ఉన్నారు బెయిల్ పై వచ్చిన మారుతి రావు తన కూతురు ఇంటికి తెచ్చుకోవడానికి మధ్యవర్తుల ద్వారా రాయబారం, ఒత్తిడి చేయడంతో పోలీసు వారు మారుతి రావు పైన మరో కేసు నమోదు చేశారు.అనంతరం మారుతీ రావు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ స్పెషల్ పీపీ పిటిషన్ ఫైల్ చేయడం జరిగింది. కొద్ది కాలానికి మారుతీరావు ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది.తదనంతరం ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ 1200 పేజీల చార్జిషీటును కూలంకషంగా అధ్యయనం చేశారు.ఈ కేసులో సాక్షుల విచారణ ప్రారంభం కాకముందే ప్రణయ్ హత్య కేసు కు సంబంధించి నిజ జీవితాన్ని మర్డర్ మూవీ రూపంలో సినీ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ(ఆర్.జీ.వి) ప్రదర్శించే ప్రయత్నం చేయగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లో ఉన్న సాక్షుల, బాధితుల రక్షణ కోసం ఉద్దేశించిన %ూవష్ఱశీఅ 15 శీట ూజ ూ (ూూూ) ూష్% ప్రకారం కేసు విచారణలో ఉండగా, సాక్ష్యం ప్రభావితం చేసే విధంగా ఉన్నందున్న ఈ సినిమాను ప్రదర్శించడానికి వీలులేదని న్యాయస్థానం ముందు పిటిషన్ ఉంచి,ఆ సినిమాను నిలుపుదల చేయించడంతో పాటు రాంగోపాల్ వర్మపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించడంలో స్పెషల్ పిపి కీ రోల్ పోషించారు.పోలీస్ వారు సేకరించిన సాక్షాదాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి విచారణ మొదలైన సందర్భంలో ప్రత్యక్ష సాక్షులతోపాటు పరోక్షంగా ఈ కేసు వివరాలు తెలిసిన సాక్షులందరిని, టెక్నికల్, డాక్యుమెంటరీ, సైంటిఫిక్, సాక్షులను కోర్టులో రికార్డు చేయించడంలో కీలకపాత్ర పోషించినారు. ఐ విట్నెస్ (ప్రత్యక్ష సాక్ష్యం)గా ఉన్న ప్రణయ్ భార్య అమృత వర్షిణి, ప్రణయ్ తల్లి ప్రేమలత క్రాస్ ఎగ్జామిన్ ను ఎదుర్కొని, కళ్లకు గట్టినట్లు జరిగిన ఇనిసెండెంట్ ను రికార్డు చేయించడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోషించిన పాత్ర అద్భుతం. సాక్షులకు సంబంధించిన చీఫ్ అఫధవిట్లను ప్రజెంట్ చేయడంలో పీపీ కీలక భూమిక పోషించారు.78 సాక్షుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతి సాక్షాన్ని అద్భుతంగా రికార్డ్ చేయించగలిగారు. సాక్షులు చెప్పిన సాక్ష్యం, కేసు పురోగతిని సాధించడంలో దోహదపడింది .నిందితులు,సాక్షులను లొంగదీసుకోకుండా, ప్రలోభాలకు గురికాకుండా టైం టు టైం పోలీస్ వారి సహకారంతో సాక్షులను ప్రజెంట్ చేయించ గలిగారు. మరణించిన మారుతీరావును మినహాయిస్తే 7 మంది నిందితులు వేరు వేరుగా 7 మంది న్యాయవాదులను పెట్టుకున్నప్పటికీ వీరం దరూ వేరు వేరుగా చేసిన క్రాస్ ఎగ్జామిన్ ను సాక్షులు అధిగమి ంచడంలో పీపీ అందించిన తోడ్పాటు సరిగ్గా పనిచేసింది.స్పెషల్ పి పి చెప్పిన ఓరల్ ఆర్గ్యుమెంటుతో పాటు 472 ఫేజీల లిఖిత పూర్వక ఆర్గ్యుమెంట్ నింధితుల తరుపు న్యాయవాదులను ముచ్చెమటలు పట్టించింది. నింధితుల కు ఎందుకు ఉరి శిక్ష విధించాలో మచ్చిసింగ్ వంటి కేసులలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఐదు తీర్పులను న్యాయమూర్తి ముందు ఉంచగలిగారు.ఈ దేశంలో ఇలాంటి పరువు హత్యలు అనేకం జరుగుతూనే ఉన్నాయి. నిందితులు ఫిర్యాదుదారులను,సాక్షుల నుండి మొదలుకొని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వరకు ప్రలోభాలకు గురి చేస్తూ వీగిపోతున్న కేసులు అనేకం ఉన్నాయి. కాని సంచలనం సృష్టించిన ఈ కేసులో సమగ్రమైన న్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ముద్దాయిలకు సుప్రీంకోర్టు ఇచ్చిన గైడెన్స్ ప్రకారం రేరెస్ట్ ఆఫ్ రేర్ కేసుగా పరిగణించాలని ప్రత్యేక న్యాయమూర్తిని కోరినారు.



**పందుల సైదులు**
న్యాయవాది
9441661192

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# అనవసరమైె పుకార్లు వద్దు, థాంక్స్

## సోషల్ మీడియాలో పుకార్లపై జడ్డూ

**అక్షిత ప్రతినిధి :**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై రోహిత్, విరాట్ ఆదివారం మ్యాచ్? అనంతరం స్పందించారు. ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచనలు లేవని క్లారిటీ ఇచ్చేశారు. కానీ, జడేజా మాత్రం కచ్చితంగా వైట్?బాల్ క్రికెట్?కు గుడ్? బై చెబుతాడని ప్రచారం కొనసాగింది. ఫైనల్ మ్యాచ్?లో జడేజా తన బౌలింగ్ కోటా పూర్తి చేసిన తర్వాత విరాట్?ను హగ్ చేసుకున్నాడు. అయితే జడ్డూ తన కెరీర్?లో ఆఖరి స్పెల్ బౌలింగ్ చేసేశాడని, అందుకే విరాట్? ఎమోషల్ హాగ్ ఇచ్చాడని వార్తలు వచ్చాయి. కానీ, మ్యాచ్ తర్వాత జడ్డూ కూడా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడలేదు. ప్రస్తుతం తన రిటైర్మెంట్?పై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జడ్డూ తాజాగా స్పందించాడు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'అనవసరమైె పుకార్లు వద్దు, థాంక్స్' అంటూ ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు. అంటే తన రిటైర్మెంట్?పై వస్తున్నవన్నీ రూమర్సే అని జడ్డూ ఈ విధంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాను కూడా మరికొంత కాలం వన్డేల్లో కొనసాగనున్నట్లు చెప్పకనే చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. ఓ వైపు ట్రోఫీ నెగ్గిన ఆనందం, మరోవైపు సీనియర్లు ఇంకా జట్టులో కొనసాగుతున్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఛేజింగ్ చివర్లో హార్దిక్ పాండ్య ఔట్ అవ్వడం వల్ల రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. అప్పటికి భారత్ విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు కావాలి. జడ్డూ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఇక 7 బంతుల్లో 2 పరుగులు కావాల్సి దశలో జడ్డూ ఫోర్ బాది, ఒక ఓవర్ మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించేశాడు. అనంతరం పుష్ప రేంజ్?లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జడ్డూ అంటే నేషనల్ కాదు ఇంటర్నేషన్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.

# 25 ఏళ్ల కిందట ఓటమికి భారత్ ప్రతీకారం

### 37 ఏళ్ల తర్వాత ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం

### ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ పలు రికార్డులు

**అక్షిత ప్రతినిధి :**

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ముఖ్యంగా 25 ఏళ్ల కిందట ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ముఖ్యంగా 37 ఏళ్ల తర్వాత భారత జట్టు ఐసీసీ ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం సాధించింది. 1988లో రవి శాస్త్రి కెప్టెన్సీలో భారత్ నెగ్గిన తర్వాత మరో ఐసీసీ ఫైనల్ లో కివీస్ పై నెగ్గడం ఇదే తొలిసారి. 1988లో షార్జా లో జరిగిన ఐసీసీ ఫైనల్ లో భారత్ కు విజయాన్ని అందించిన కెప్టెన్ గా రవిశాస్త్రి నిలిచాడు. ఆ తర్వాత మూడున్నర దశాబ్దాల అనంతరం ఓ ఐసీసీ ఈవెంట్ ఫైనల్లో కివీస్ ను రోహిత్ శర్మ సారథ్యంలోని భారత్ చిత్తు చేసింది. ఈ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలోనూ కివీస్ ను భారత్ మట్టి కరిపించింది. 2003 వన్డే వరల్డ్ కప్ లో గంగూలీ నేతృత్వం లోని జట్టు విజయం అనంతరం న్యూజిలాండ్ పై భారత్ నెగ్గిన ఐసీసీ టోర్నీ మ్యాచ్ ఇది కావడం విశేషం. తాజాగా ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ లో మరో బంతులు మిగిలి ఉండగానే నాలు వికెట్ల తేడాతో రోహిత్ కెప్టెన్సీలో విజయం దక్కింది. దాంతో 2000 సంవత్సరంలో ఐసీసీ చాంపియన్ ట్రోఫీ ఫైనల్ భారత్ కు ఎదురైన ఓటమికి 25 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సౌరవ్ గంగూలీ అనంతరం రెండు దశాబ్దాలుగా ఐసిసి టోర్నీలో కివీస్ పై భారత్‌కు విజయాలు దక్కలేదు. మరోవైపు రోహిత్ కెప్టెన్సీలో భారత్ వరుసగా రెండో మేజర్ ఐసీసీ టోర్నీని తమ ఖాతాలో వేసుకుంది. గత ఏడాది టి20 వరల్డ్ కప్ నెగ్గిన భారత్, అనంతరం జరిగిన ఐసిసి ఛాంపియన్ ట్రోఫీ ని ముద్దాడింది. ఎలాంటి ఓటమి లేకుండా రెండు ఐసీసీ టోర్నీలు




(టీ20 వరల్డ్ కప్ 2024, చాంపియన్స్ ట్రోఫీ 2025) అందించిన కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు.మరోవైపు న్యూజిలాండ్ ను చూసి క్రికెట్ ప్రేమికులు జాలి చూపుతున్నారు. 2015, 2019 వన్డే వరల్డ్ కప్ లలో ఫైనల్స్ లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చేతిలో ఓటమి పాలైంది. తాజాగా భారత్ చేతిలో ఓటమితో మరో ఐసీసీ మేజర్ ట్రోఫీని కివీస్ కోల్పోయింది. గత కొన్నేళ్లుగా నిలకడగా, మంచి ప్రదర్శన చేస్తున్న జట్లలో న్యూజిలాండ్ ఒకటి. కానీ టైటిల్ రేసులో తడబడి వరుస ట్రోఫీలు కోల్పోతుంది. కానీ జెంటిల్మెన్ గేమ్ లో వాళ్ల స్ఫూర్తి, స్పోర్టివ్ స్పిరిట్ క్రికెట్ ప్రేమికులు ఎన్నటికీ మరిచిపోరు.



# టారిఫ్ భయాలను దాటుకొని..

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. వరుస నష్టాల నుంచి గత వారం లాభాలబాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు.. మదుపరులను అమ్మకాల ఒత్తిడిలోకి నెడుతున్న విషయం తెలిసిందే. దీంతో సూచీలు భారీగా పడిపోతూ వచ్చాయి. అయితే గత వారం ఈ ధోరణికి విరామం ఇచ్చారు మదుపరులు. ఫలితంగానే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,134.48 పాయింట్లు లేదా 1.55 శాతం పుంజుకొని 74,332.58 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 427.80 పాయింట్లు లేదా 1.93 శాతం అందుకొని 22,552.50 దగ్గర ముగిసింది. యుటిలిటీస్, పవర్, సర్వీసెస్, మెటల్, టెలికం, కమోడిటీస్, చమురు-గ్యాస్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్ రంగాల షేర్లు ఆకర్షణీయంగా కనిపించడంతో ట్రంప్ టారిఫ్ భయాలను ఇన్వెస్టర్లు అధిగమించగలిగారు.

ఈ క్రమంలో ఈ వారం కూడా మార్కెట్లకు పెట్టుబడుల మద్దతు లభించవచ్చన్న అంచనాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కోలుకుంటే మార్కెట్ సెంటిమెంట్ మరింతగా బలపడే వీలున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,100 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,900–23,200 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..:**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడుదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఇన్వెస్టర్లదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# పోస్టల్ ఇన్సూరెన్స్ భళా.. బీమా ధీమాతోపాటు చక్కని ఆర్థిక ప్రయోజనాలు. .గ్రాడ్యుయేట్లకూ పీఎల్ఐ అవకాశం

**అక్షిత ప్రతినిధి :**

జీవిత బీమా ఆకర్షణీయ రాబడులనూ అందిస్తే బాగుంటుంది కదూ. మనకు, మన కుటుంబ సభ్యులకు బీమా ధీమాతోపాటు చక్కని ఆర్థిక ప్రయోజనాలూ అందితే అంతకన్నా ఇంకేం కావాలి మరి. అయితే ఇలాంటి బెనిఫిట్స్, ఫీచర్లతోనే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎల్ఐ) అందుబాటులో ఉన్నది. ఇదేదో నిన్నమొన్న పరిచయమైనది కాదు.. 141 ఏండ్ల చరిత్ర ఉన్నదీ బీమాకు. నిజానికి ఆరంభంలో తపాలా శాఖ ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఓ సంక్షేమ పథకంగా మొదలైన పీఎల్ఐని.. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు, భద్రతా సిబ్బందికి, సర్కారీ సంస్థల్లో కొలువులు చేస్తున్నవారికి వర్తింపజేశారు. కాలక్రమేణా వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, సీఏల వంటి ప్రొఫెషనల్స్‌తోపాటు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో నమోదైన కంపెనీల ఉద్యోగులకూ అవకాశం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల గ్రాడ్యుయేట్లకూ పీఎల్ఐ సౌకర్యాన్ని పొడిగించారు. ఇక ఈ బీమాలోని పథకాల విషయానికొస్తే..



# సావిత్రిబాయి పూలే వర్ధంతి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త మరియు కవయిత్రి ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గీతా సెల్ జిల్లా కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కొయ్యడ నవీన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి బాబు,మద్దికుంట కరుణాకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బచ్చలి రాజు, బూత్ అధ్యక్షులు దండు బాలచందర్, మరియు శ్రీరాముల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఈవో, అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తాత్కాలిక సిబ్బంది ఫోన్ ఫే ద్వారా డబ్బులు వసూలు చేసి 500/- స్పెషల్ దర్శనం గుండా అక్రమంగా పంపుతున్నారు. అని కొమురవెల్లి గ్రామ యువత ఆరోపించారు. గతంలో ఇలాంటి విషయాల్లో ఈవో జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకున్నారు అని గుర్తు చేశారు. వివిఐపి పాసులు కూడా ఇష్టారాజ్యంగా ఇస్తున్నారు, దీని వల్ల ఆలయ ఆదాయానికి గండి పడుతోందని తెలిపారు. చేతివాటం ప్రదర్శించిన తాత్కాలిక సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొమురవెల్లి ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ ద్వారా మురుగునీరువల్ల భక్తులుప్రజలుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే మురుగునీరు నుంచి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ అధికారులు నిర్లక్ష్యంతో కాకుండా విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ యువత ఏర్పుల మహేష్,సనాధి కరుణాకర్, ఉప్పల వంశీ,దొడ్ల ప్రవీణ్,గజ్జె వెంకటేష్,మ్యాకల నిఖిల్, పాశం భరత్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల నీటిని అందించి రైతులను ఆదుకోవాలి




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిపిఎం చేర్యాల మండల మరియు పట్టణ కమిటీల ఆద్వర్యంలో తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, సోమవారం సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తగు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని స్తానిక గిర్దావర్ రాజేందర్ రెడ్డి కి అందజేయడం జరిగింది.అనంతరం వెంకట్ మావో మాట్లాడుతు,రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని, చేర్యాల మండలం లోని దేవాదుల నీటిని చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందనీ ఆరోపించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 నుండీ 50 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి పంట పొలాలు ఎండిపోకుండా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ గౌడ్, మండల కమిటి సభ్యులు గొర్రె శ్రీనివాస్, నాగపూరీ కనకయ్య,దర్శనం రమేష్, రేపాక కుమార్, మోకు ఇంద్రారెడ్డి, దొండకాయల సంపత్, ఎండీ కరీం, పట్టణ నాయకులు రాళ్ళబండి భాస్కర్, మూస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, దోనికేల కనక లక్ష్మీ, శాఖ కార్యదర్శులు గుండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్మడపల్లిలో ఘనంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం...

**జనగామ/ తమ్మడపల్లి, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సోమవారం కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరతి కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మహిళలు ఉదయం వేళల్లోనే స్వామి వారికి బోనాలు సమర్పించారు. వీరన్నలు బోనాల చుట్టు గావు పట్టడం ఆకర్షించింది. ఆదివారం రోజున లింగాల కార్యక్రమాన్ని నిర్వహించగా... సోమవారం స్వామివారి కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ప్రతీఇంటా బంధుమిత్రులతో కళ్యాణ వేడకల సందర్భంగా బంధుమిత్రులు పిల్లాపాపలతో... కళకళలాడాయి.... గ్రామం మొత్తంలో జన సందడి కనిపించింది... ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు... ఆలయ కమిటీ సభ్యులు... తదితరులు ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించి... కురుమల ఆచారాల గురించి వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్మన్ ఉమా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంఘం నాయకులు, బంధుమిత్రులు, పిల్లాపాపలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత షేక్ చోటే బాబాను ఘనంగా సత్కరించిన బంధువులు స్నేహితులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

డాక్టరేట్ గ్రహిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ చోటే బాబాకు డాక్టరేట్ పొందటం పట్ల రబ్బనా రేడియం కార్ యాక్సిరిస్ వ్యవస్థాపకులు యండి అఫ్జల్ ఎఐటియుసి నాయకులు మంద వెంకటేశ్వర్లు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక బైపాస్ రోడ్డు నందు గల సిపిఐ పార్టీ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్ నందు రబ్బనా రేడియం మరియు కార్ యాక్సిరిస్ షాపులో డాక్టరేట్ గ్రహిత షేక్ చోటే బాబాను పూలమాలలు శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ డాక్టరేట్ సెమినార్లో 2025 యూరోపియన్ యూనివర్సిటీ వారు అమెరికన్ యూనివర్సిటీ వారు కలిసి ప్రపంచంలో ఒక 20 దేశాలలో పలు రంగాలలో సేవలు గుర్తించి ఢిల్లీలో ఫైవ్ స్టార్ హొటల్లో సెమినార్ జరిగిందని తెలియజేశారు. ఈ సెమినార్ లో కాంగ్రెస్ సీనియర్



నాయకులు ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ చోటేబాబాకు యూరోపియన్ యూనివర్సిటీ వారు గౌరవడాక్టరేట్ డిగ్రీని సోషల్ సర్వీస్ మరియు పబ్లిక్ రిలేషన్షిప్ పైన ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సెమినార్ లో 2025 సంవత్సరానికి 20 దేశాల్లో వారి వారి సేవలను గుర్తించి వందమందికి డాక్టరేట్ ఇవ్వటం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథులుగా పలు దేశాల నుండి ఎంబసీ కౌన్సిలర్ గణ హై కమిషన్ శ్రీలంక గ్లోబల్ టూరిజం కౌన్సిల్ మెంబర్ పలస్తీన్ ఎంబసీ కౌన్సిలర్ ఐలాండ్ ఇటలీ అమెరికా యూరప్ ఫ్రాన్స్ ఇంటర్నేషనల్ డెలిగేట్స్ సెంట్రల్ యూనివర్సిటీ వారణాసి యూనివర్సిటీ వెంకటేశ్వర ఓపెన్ యూనివర్సిటీ మోనాడ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లు మరియు ప్రొఫెసర్లు సెంట్రల్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ భారత పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ జితేందర్ సింగ్ షుంటే మరియు అధికారులు మేధావులు పాల్గొన్నారని తెలిపారు. ఇంత పెద్ద సెమినార్లో ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి షేక్ చోటే బాబాకు ఈ డాక్టరేట్ డిగ్రీ రావడం అందరూ సంతోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యండి నవాజ్ ఖాజా మల్సూర్ అర్షద్ చాంద్ పాషా రాధాకృష్ణ కర్నాకర్ రెడ్డి శ్రీనివాస్ ఖాదర్ బాబా శఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్యతో 10 కుటుంబాలకు నష్టం



## పరువు హత్యలు ఇప్పటికైనా ఆపాలి తండ్రి బాలస్వామి





**మిర్యాలగూడ, మార్చి 10 అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పట్టపగలు కులాంతర వివాహం చేసుకున్నందుకు తన కుమారుడు ప్రణయ్ ను హత్య చేసి పది కుటుంబాలను ఆగం చేశారని ఎవరు బాగు పడలేదని ప్రణయ్ తండ్రి పెరుమాల్ల బాలస్వామీఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, ఎస్సి, ఎస్టీ అట్రోసిటీ కోర్టు సోమవారం ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించి ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులు పూలు సమర్పించి నివాళులర్పించి విలేఖరులతో మాట్లాడుతూ తాను కొడుకును, మనవడు తండ్రిని, భార్య భర్తను, తల్లి కొడుకును కోల్పోయారని చాలా నష్టపోయామని బాధ తీర్చ లేనిదని ఆయన అన్నారు. ఇలాంటి పరువు హత్యలు పునరావృత్తం కాకూడదని న్యాయమూర్తిఇచ్చిన తీర్పు, పోలీసు అధికారుల సహకారం సంపూర్ణంగా ఉందని న్యాయ వ్యవస్థపై గట్టి నమ్మకం కలిగించిందని ఆయన అన్నారు. ప్రణయ్ పరువు హత్య అనంతరం రాష్ట్రంలో ఇలాంటి హత్యలు ప్రారంభమయ్యాయని వీటికి అంతం పాలకాలనీ కోరారు. సమావేశంలో ప్రణయ్ తల్లి ప్రేమలత, తమ్ముడు అజయ్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి బాలమ్మ మృతి



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన చిరగోని బాలమ్మ, భర్త నర్సింహా, 58 సంవత్సరాలు, కులం : యాదవ్ మునుగోడు లోని చౌటుప్పల్ రోడ్డు లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ దగ్గరలో నివాసం ఉంటూ గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నది. ప్రతి రోజు ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంటది. అదే మాదిరిగా, ఈ రోజు సదరు చిరగోని బాలమ్మ మునుగోడు కు చెందిన నారగోని నర్సింహా తో కలిసి గొర్రెలను తోలుకొని వెళ్తుండగా, మార్గ మధ్యలో కమ్మగూడెం శివారులోని కర్నాటి ఈశ్వర్ చలక వద్దకు వెళ్లేసరికి మునుగోడు వైపు నుండి %ూ 05 జుఖీ% 0202 నెంబర్ గల ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ దెండే మల్లేష్ అనే వ్యక్తి ట్రాక్టర్ ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి చిరగోని బాలమ్మ కు టక్కర్ ఇవ్వగా బాలమ్మ కు రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయింది. ఇట్టి విషయములో మృతిరాలి కొడుకు చిరగోని లింగస్వామి పిర్యాదు ఇవ్వగా సదరు దెండే మల్లేష్ పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు మునుగోడు ఎస్ఐ ఈ రవి తెలిపారు.

# నూతన ఎస్పీని కలిసిన హుజూర్ నగర్ సీఐ

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహను హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు ఎస్పీ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

## నల్గొండ జిల్లా కోర్టు లితీర్పును స్వాగతిస్తున్నాం

## కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి

## ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించ

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశురాములు

**మిర్యాలగూడ నవభూమి మార్చి 10 అక్షిత ప్రతినిధి :**

2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికీ ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించింది ..ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపియ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర




సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా హాబతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు అమృతకు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు. తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్యను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు. పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు కేవీపీఎస్, పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# అలాంటప్పుడు విడిపోవడం బెటర్..: తమన్నా



పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. 'ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.



# లక్ష్యాన్ని ముద్దాడేదాకా వెనకడుగేయను: సమంత

'నా పదిహేనేళ్ల ప్రయాణం ఓ పాఠం.. ఆ పాఠం నుంచి పోరాటం నేర్చుకున్నా.' అంటున్నారు అగ్ర నటి సమంత. తన కెరీర్ పదిహేనేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, గడచిన కాలం గురించీ, భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాల గురించి సోషల్ మీడియాలో స్పందించారు సమంత. 'అపజయాలు ఎదురైనప్పుడు కెరీర్‌ను సవాలుగా తీసుకోవడం మామూలే. కానీ నేను విజయాలను సవాలుగా తీసుకుంటా. ఓ విజయం దక్కితే.. దాన్ని మించిన విజయం కోసం శ్రమిస్తా. అదే నా సక్సెస్ వెనుక ఉన్న రహస్యం' అని తెలిపారు సమంత. 'ఇక నుంచి కొత్త సమంతను చూస్తారు. నా ప్రయాణంలో అనుకున్న లక్ష్యాన్ని ముద్దాడే దాకా వెనుకంజ వేయను. నా ప్రయాణం భావితరాలకు పాఠం కావాలి. ఓ స్త్రీగా నాకంటూ చరిత్రలో కొన్ని పేజీలుండాలి.. అదే నా లక్ష్యం. దానికోసం ఇకనుంచి నా పోరాటం నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది.' అంటూ పేర్కొన్నారు సమంత. మహిళా దినోత్సవం నేపథ్యంలో ఆమె ఇచ్చిన ఈ స్టేట్మెంట్ చూసినవారంతా.. సమంతలో ఓ పొలిటికల్ లీడర్‌ని చూస్తున్నారు. భవిష్యత్‌లో పాలిటిక్స్‌లోకి వెళ్తుందేమో.. అంటూ కామెంట్లు కూడా పెడుతున్నారు. కొందరైతే 'తలైవీ..' అంటూ ఏకంగా జయలలితతో పోల్చేస్తున్నారు.





# అనుకోని అతిథికి మెగా సత్కారం

ఈ స్టిల్ చూసినవారంతా.. మెగాస్టార్ 'విశ్వంభర'లో శ్రీలీల స్పెషల్ సాంగ్ చేస్తున్నదా? అనే డౌట్ రాక మానదు. అసలు విషయం ఏంటంటే.. చిరంజీవి 'విశ్వంభర' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ ఏడెకరాల్లో జరుగుతున్నది. అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీలకు.. పక్క సెట్‌లో మెగాస్టార్ ఉన్నారని తెలిసింది. అంతే.. ఆనందం ఆపుకోలేక 'విశ్వంభర' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చేసింది శ్రీలీల. చిరంజీవిని కలిసి పాద నమస్కారం చేసేసింది. మహిళా దినోత్సవం రోజున అనుకోకుండా వచ్చిన ఈ అతిథిని మెగాస్టార్ గౌరవంగా శాలువా కప్పి సత్కరించారు. అంతేకాక దుర్గాదేవి రూపం ముద్రించిన ఓ శంఖాన్ని కూడా బహూకరించారు. మెగాస్టార్ నుంచి ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల.. ఆనందం వ్యక్తం చేస్తూ.. చిరంజీవితో ఉన్న ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేశారు. అదనమాట విషయం.



# మంచుకొండల్లో పోరాటం

'అఖండ' సినిమా బాలకృష్ణ కెరీర్‌కి మేలి మలుపు. ఎందుకంటే.. అక్కడ్నుంచి మొదలైన బాలయ్య విజయవిహారం ఇంకా అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. లైన్లో నాలుగు హిట్లను ఆపకుండా కొట్టారు బాలయ్య. ఇప్పుడు అయిదో హిట్ కోసం 'అఖండ 2- తాండవం' సినిమాని రెడీ చేస్తున్నారు. దాంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. దర్శకుడు బోయపాటి శ్రీను ఎంతో ప్రస్టేజియస్‌గా పానిండియా స్థాయిలో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. వచ్చే వారం నుంచి హిమాలయాల్లో షూటింగ్ ప్లాన్ చేశారు బోయపాటి. ఇందులో మురళీకృష్ణగా, అఖండ రుద్రసికిందర్ అఘోరాగా రెండు విభిన్నమైన పాత్రల్ని బాలయ్య పోషిస్తున్న విషయం తెలిసిందే. రేపు హిమాలయాల్లో అఖండ రుద్రసికిందర్ అఘోరా పాత్రపై కీలక సన్నివేశాలను తీస్తారట. ప్రేక్షకుల్ని రోమాంచితం చేసేలా ఈ సన్నివేశాలుంటాయని చిత్రబృందం చెబుతున్నది. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతోపాటు కీలక పాత్రధారులంతా పాల్గొంటారట. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి థమన్ సంగీతాన్ని సమకూరుస్తున్న విషయం తెలిసిందే.

# సోషల్ మీడియా నేపథ్యంలో

రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన చిత్రం 'శారీ'. గిరికృష్ణ కమల్ దర్శకుడు. రవిశంకర్ వర్మ నిర్మాత. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో సత్య యాదు, ఆరాధ్యదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ నెల 21న పానిండియా స్థాయిలో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ కళాశాల విద్యార్థులతో చిత్రబృందం ఇంటరాక్ట్ అయ్యారు. అగ్రదర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, హీరోహీరోయిన్లు సత్య, ఆరాధ్యదేవి, నిర్మాత రవిశంకర్‌వర్మ, రామ్‌గోపాల్‌వర్మ సోదరి విజయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత సమాజంపై సోషల్‌మీడియా ప్రభావం ఎంతవరకు ఉంది అనే విషయంపై విద్యార్థుల అభిప్రాయాలను చిత్రబృందం తెలుసుకున్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురిని నియమించడం బీసీల విజయం... లింగంగౌడ్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయశాంతి,సిపిఐ పార్టీ నుంచి నెల్లికంటి సత్యం, బిఆర్ఎస్ పార్టీ నుంచి దాసోజ్ శ్రవణ్ లను నియమించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం ప్రకటిస్తు ఆయా పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇది బీసీల విజయంగా లింగంగౌడ్ అభివర్ణించారు. బీసీలల్లో వచ్చిన చైతన్య%శీ%, ఐక్యత వల్లనే అన్ని పార్టీలు బీసీలకు సముచిత గౌరవం ఇచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి వేడుకలను గాసిరాం తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఎస్ ఆర్ డి రామ్ మాట్లాడుతూ విద్యా విప్లవ కారిని నేటి మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సమాజంలోని అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం ఆమె విద్య కోసం పేద పిల్లల భవిష్యత్తుకు చదువు ఎంత అవసరమో స్వయంగా పాఠశాలలను నిర్మించి వాటిలో తానే టీచరై బోధన చేసి ఎన్నో కష్టాలను అవమానాలను ఎదుర్కొని ఈరోజు ఈ భారత దేశంలో స్త్రీలు స్వేచ్ఛగా స్వాతంత్రంగా చదువుకోవడానికి పునాది వేసిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు నేటి సమాజంలో చాలామందికి ఈ మహనీయురాలు గురించి తెలియకపోవడం శోచనీయమని విద్యార్థి దశ నుంచే సావిత్రిబాయి పూలే యొక్క జీవితాన్ని ఆమె చేసిన త్యాగాలను తెలుసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బాగా చదివి ఆర్థిక ఉన్నతి పొందాలి





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకుఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు.



ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాల లోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్ లను అందజేశారు .ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బిసి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు,అడవిదేవులపల్లి , షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ, ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీ డి శారద ,ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పోలీస్ స్టేషన్ను సందర్శించిన నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...

**జనగామ /రఘునాథపల్లి, అక్షిత ప్రతినిధి:**

నూతనంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గా... బాధ్యతలను తీసుకున్న... సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్... సోమవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ కు సందర్శించి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల యొక్క వివరాలు, సిబ్బంది వివరాలను వారి పనితీరును, రికార్డుల నిర్వహణను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జనగామ రూరల్ ఎ. శ్రీనివాసరెడ్డి ని అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, స్టేషన్ఘన్పూర్ ఏసీపీ ఆర్ భీమశర్మ, పి ఎస్ ఐ కందుకూరి సోని, ఏ ఎస్ ఐ కనకయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 11 మార్చి 2025 | పేజీలు : 8

## విద్యా నిధికి మైహోం భారీ విరాళం



వార్త 8లో

# ప్రజావాణికి రెండే ఫిర్యాదులు

**మిర్యాలగూడ మార్చి 10 అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు రెండు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండటం వల్ల రెండు నెలల అనంతరం ప్రజావాణి నిర్వహించడం వల్ల తక్కువగా ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టుల ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రేఖల మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్లుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి. నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, ఎఇఓ షఫీ, మునిసిపల్ ఎస్ఎ శంకర్ లు పాల్గొన్నారు.





## సావిత్రి పూలేకు ఘన నివాళులు

వార్త 8లో



## ఎస్సి వర్గీకరణ అయ్యే దాకా ఉద్యోగ నియామకాలు ఆపాలి

వార్త 8లో

## సామూహిక శ్రీసాయిసత్య వ్రతాలు

**మిర్యాలగూడ మార్చి 10 అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీ సాయి సత్య వ్రతములను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకంల అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, వాసు, పద్మ, సీత, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.



# మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసం...ఒకరు అరెస్ట్

**కారు, ఐ ఫోన్లు, 8 స్కూటర్లు, 7 వాషింగ్ మిషన్లు,11 టివీలు స్వాధీనం డిఎస్పీ రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, మార్చి 10 అక్షిత ప్రతినిధి :** సభ్యులను చేర్పిస్తే వారి కమిషన్ ఇస్తామని ఆశ చూపి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో వెలుగు చూసింది. అట్టి కేసు వివరాలను డీఎస్పీ రాజశేఖర్ రాజు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. వరంగల్ జిల్లా హనుమకొండ పట్టణం ఎక్సైజ్ కాలనీ చెందిన మోటపోతుల వెంకటేష్ గత ఎనిమిది నెలల క్రితం మెటీరియల్ ఎంపైర్ ఎల్ఎల్పి కంపెనీ స్థాపించి రిజిస్ట్రేషన్ చేసి మ్యాగ్నెటిక్ తెరపి ప్రొడక్ట్స్ అమ్ముతూ మల్టీ లేవల్ మార్కెటింగ్ ప్రారంభించారు. 9945, 16500 రెండు స్లాబులు నిర్ణయించి అలా చెల్లించిన వారికి ఆ స్లాబ్ ప్రకారం వస్తువులు ఇవ్వడంతో పాటు ఒక ...మిగతా 2లో




## ఖమ్మంలో రాయల్ పికల్స్ స్టాల్ ప్రారంభించిన తంబూరి దయాకర్ రెడ్డి

వార్త 8లో

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసం...ఒకరు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఐడి క్రియేట్ చేసి అలా ఒక్కొక్కరు ఇద్దరు చొప్పున కంపెనీలో జాయిన్ చేయిస్తే ప్రతి ఐడీకి 1200, 2400 చొప్పున పారితోషికం ఇస్తామని నమ్మబలికి మిర్యాలగూడ సూర్యాపేట వరంగల్ లో సుమారు 600 మంది నిరుద్యోగులను చేర్పించి మోసం చేసినట్టు తెలిపారు. భారీ కమిషన్ తో పాటు విలువైన వస్తువులు పారితోషకంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేశాడని మిర్యాలగూడ చెందిన బొంగరాల సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు సోమవారం నిందితుడైన మోటాపోతుల వెంకటేష్ ను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. అతని వద్ద 8.40 లక్షల విలువ చేసే 11 టీవీలు, ఏడు వాషింగ్ మెషిన్లు, 8 స్కూటర్లు, ఐఫోన్, ఒక కారును స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కంపెనీకి ఎంత ఇంకెవరైనా మోసపోయినట్లయితే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు.



కార్యక్రమంలో ఇన్చార్జి సిఐ పి నాగార్జున, ఎస్సై సైదిరెడ్డి, బి. శ్రీనివాస్ కానిస్టేబుల్ వీరబాబు ఉన్నారు.

# ఎండిన వరి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వెలగల బాలకృష్ణ, కాకల కిష్టయ్య, పోతుగంటి శ్రీధర్, బోడిగం రామ్ రెడ్డి, బీర్ల రాజు, బిర్లా నరేష్ రైతులకు చెందిన ఎండిన వరి పంటలను, సోమవారం సందర్శించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షు లు ముస్త్యాల నాగేశ్వరరావు, జిల్లా రైతు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లో లీడర్ మంగోల్ చంటి లు సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ముందుచూపు లేకపో వడం వల్ల ఈరోజు రాష్ట్రంలో సాగునీరు తో చెరువులు కుంటలు నింపకపోవడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోవడం వలన తెలంగాణ రాష్ట్రంలోని రైతులు అన్నమో రామచంద్ర అని అరిగోస పడుతున్నారు అని అన్నారు. ఎండిన పంటలకు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నా చేస్తామన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి మన ప్రాంత రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని గోదావరి జలాలను మన తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా వెంటనే పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, టౌన్ సెక్రెటరీ బురగోని తిరు పతి గౌడ్, నాయకులు ,, మంచాల కొండయ్య, బిరెడ్డి ఇన్నారెడ్డి, పాక పరశురాములు, చింతల పరశురాములు, పచ్చి మడ్ల మానస, యాట బిక్షపతి, ఔషర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు




**రాయపర్తి అక్షిత ప్రతినిది**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని,మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, దళిత రత్న అయిత మల్లేష్ విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి స్త్రీ హక్కుల కొరకు పోరాటం చేసి అగ్రవర్ణాలచే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఈ దేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, ప్రతి ఒక స్త్రీ నేడు చదువుకుంటుందంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే త్యాగం వల్లనే అని ఎంతో మంది స్త్రీలను నేడు తెలుసు.. తెలియదు ఎందుకంటే ఈ యోధురాలు గురించి విద్యాభ్యాస పుస్తకాలలో ఎక్కడ కూడా లిఖించకుండా జాగ్రత్త పడ్డారు అగ్రవర్ణాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గారే శ్రీనివాస్, మద్దెల వెంకటేశ్వర్లు, యాకన్న, కంటం వీరస్వామి, ఐత లక్ష్మణ్,సంపత్, చల్ల నరేష్, ఇల్లందుల చందు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ‘ఏ బ్లాక్ లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచంలో మహిళల శక్తిని ఎవరూ ఆపలేరనీ, ఎక్కడ స్త్రీ గౌరవం పొందుతుందో అక్కడ దేవతలు సంచరిస్తారని అన్నారు. కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, మహిళా సృష్టికి మూలం అని, స్త్రీ లేకపోతే జననం లేదనీ, స్త్రీ లేకపోతే గమనం లేదనీ, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ, చంద్రమౌళి, కాలనీ మహిళా మండలి సభ్యులు విజయలక్ష్మి, నారాయణమ్మ, వరాలు, లక్ష్మి, సుధా, వాణి, చంద్రకళ, మాధవి, భాగ్యలక్ష్మి, దేవకి, శ్రీదేవి, ఉష కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం కోర్టు ఎదురుగా చోటుచేసుకుంది. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు 11వ వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ కస్తాల శ్రవణ్ (43) అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కింద పడడంతో శ్రావణ్ తలకు బలమైన గాయం కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అతనికి భార్య,కుమార్తె,కొడుకు ఉన్నారు.



# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు నియామకం

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా హుజూర్ నగర్ కి చెందిన ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ హైదరాబాదులోని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవి పటేల్,రాష్ట్రఉపాధ్యక్షులు బాజినేని రాజేందర్,హైదరాబాద్ నగర అధ్యక్షులు ఆర్ వి మహేందర్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు,రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో మున్నూరు కాపుల బలోపేతం కోసం తన శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో ఆవుల కిరణ్ పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ఎల్ఆర్ఎస్ అవగాహన సెమినార్

## -జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాలో ఎల్ఆర్ఎస్ పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవ ంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు స్థలాల యజమానులు డాక్యుమెంట్ రైటర్స్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది పాత్రికేయులు వెంచర్ ఓనర్స్ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్ పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని




ఎల్ఆర్ఎస్ మాడ్యూల్ ను రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు మార్గదర్శకా లను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్ రమా కిషోర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సేవకులు, ఓ.యం.ఆర్.ఎఫ్ ఫౌండర్, చైర్మన్ ఓంప్రకాశ్ గౌడ్ జన్మదిన వేడుకలు





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

ప్రముఖ వ్యాపార వేత్త, ఓ.యం.ఆర్.ఎఫ్ ఫౌండర్, చైర్మన్ రాచమల్ల ఓం ప్రకాశ్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు దీప్తి శ్రీనగర్ నగర్ కాలనీ లోని తన నివాసంలో వివిధ రాజకీయ పార్టీల కి చెందిన ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పురప్రముఖులు పుట్టిన రోజు శుభకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ అధ్వర్యంలో ఓం ప్రకాశ్ గౌడ్ ను శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి వారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కడుకుంట్ల రాంబాబు, సురేష్, నవీన్ నేత,బాలుమహందర్, కొండ అశోక్ గౌడ్, బంగారం,రాయకోటి శ్రీకాంత్, రాజు రెడ్డి,సత్యరాజ్, శ్రీకాంత్, నరసింహ, నరేంద్ర, ఓంకార్, లోకేష్ లతో పాటు స్టాలిన్ నగర్ కి చెందిన ఏ. శంకర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, మన్నె విజయ్ ముదిరాజ్, తాండ్ర రాజు గౌడ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మండల అధ్యక్షులు కొమ్ము రవి



చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కొరకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో 10 లక్షల రూపాయల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో, 25 లక్షల అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం మరియు ఎస్సీ సబ్ ప్లాన్ ఐదు లక్షలు పనులు గ్రామానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి సీసీ రోడ్డు పనులను సోమవారం చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకటస్వామి తో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మాజీ కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెపు మహేష్, తలపెల్లి రమేష్, చేర్యాల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూమని బాలరాజు, ఆరుట్ల వినీత్, మరియు గ్రామ నాయకులు జింకల మోహన్ రామ్, తిరుపతి, చిన్నల వెంకటేశం, నరసయ్య, అంబర్ల యాదగిరి, జిల్లా వెంకటేశం, రాకేష్, పోతురాజు, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ లోని అంగన్వాడీ సమస్యలను సొంత నిధులతో పరిష్కరిస్తా...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

హాఫిజ్ పెట్ 109 డివిజన్ పరిధిలో ఉన్న సాయి నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అంగన్వాడి టీచర్ జ్యోతి ని అడిగి అక్కడి సమస్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌడ్ తెలుసుకున్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ సాయి నగర్ లో ని అంగన్వాడి కేంద్రంలో ఉన్న అన్ని సమస్యలను తన సొంత నిధులు ఖర్చు చేసి సమస్యల ను



పరిష్కరిస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంజు సాగర్, రెడ్డి, కామాజీ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబు గౌడ్, రంజిత్, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా మసీదులలో పారిశుధ్య పనులు నిర్వహించాలి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఈద్గా తోపాటు పలు మసీదులలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతూ సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ కు ముస్లిం మైనార్టీ రూరల్ జెఏసి నాయకులు వినతిపత్రం సమర్పించారు. మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టటం బ్లీచింగ్ చల్లడం మురికి కాల్వలను శుభ్రపరచడం వీధిదీపాలు వెలిగేలా పర్యవేక్షించడం చేయాలని కోరారు. అదేవిధంగా ఈద్గా ప్రాంతంలో కూడా పారిశుద్ధ పనులు చేపట్టటం తోపాటు పండగ నమాజు రోజు అక్కడ టెంట్లు నీటి సౌకర్యం ఇతర మౌలిక వసతులు కల్పించాలని ముస్లిం మైనార్టీ రూరల్ జేఏసీ నాయకులు మహమ్మద్ గౌస్ షేక్ నజురుద్దీన్ షేక్ మస్తాన్ షేక్ అబూబకర్ రషీద్ జబ్బార్ మోహిన్ జాఫర్ రఫీ మస్తాన్ గౌస్ పాషా మస్తాన్ ఖాన్ షరీఫ్ యాసిన్ తదితరులు వినతి పత్రం సమర్పించే బృందంలో పాల్గొన్నారు.



# సాహి చౌదరి రెస్టారెంట్ ప్రారంభం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం- గోకినపల్లి గ్రామాల మధ్యలో ఖమ్మం- కోదాడ జాతీయ రహదారి పక్కన ఎస్ సందీప్ నిర్వహణలో సాహి చౌదరి రెస్టారెంట్ దాబా నిన్న వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పూజలు నిర్వహించి రెస్టారెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సందీప్ మాట్లాడుతూ నాన్ వెజ్ బిర్యానీలు తందూరి ధమ్ బిర్యాని రోటి పరోటా ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ టీ వంటి అన్ని రకాల ఐటమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టెలికాం శాఖ డైరెక్టర్ ఉమెన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం...!





## మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి...!!

## వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే ఆర్బీఎస్కేల ద్వారా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్లజోళ్లను అందించారు.అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీజీవోస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఖాజా షరీఫ్, సీడీపీవో రమాదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ హెచ్. శారద, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా... ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలి...!

రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 21 వతేదిన ఉదయం 10 గంటలకు జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద సర్వాయి పాపన్న జనగామ జిల్లా సాధన కోసం రఘునాథ పల్లి మండల కేంద్రంలో సన్నాహక3 సదస్సు ఏర్పాటు కోసం మాజీ యంపిపి ఎర్రోల్ల కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్ధానం మేరకు జనగామ జిల్లా కు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేయలని జనగామ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఒక్క రోజు దీక్ష కోసం సన్నహక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నీ వర్గాల ప్రజలు కులమతలక తీంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని మురహరి గౌడ్, కొప్పుల రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మెరుగు బాలరాజు గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడు, రవి గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, సిద్దయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలనివరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాద, పి. ప్రావీణ్య లు అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ ,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.



# సియం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

వరంగల్, అక్షిత బ్యూరో:

మార్చి 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ డీసీపీ రాజ మహేం ద్ర నాయక్ ఘన్ పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డు లోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు సి. యం కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి లో సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మండల అధ్యక్షులు కొమ్ము రవి

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కొరకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో 10 లక్షల రూపాయల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో, 25 లక్షల అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం మరియు ఎస్సీ సబ్ ప్లాన్ ఐదు లక్షలు పనులు గ్రామానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి సీసీ రోడ్డు పనులను సోమవారం చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షులు కోట వెంకటస్వామి తో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మాజీ కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ గూడెపు మహేష్, తలపెల్లి రమేష్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులను అభినందించిన బల్దియా కమిషనర్ అశ్విని తానకి వాకడే

వరంగల్, అక్షిత బ్యూరో:



అంతర్జాతీయ స్థాయి జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులను బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భం గా వరంగల్ లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాల కు చెందిన యాజమాన్యం విద్యార్థులు సోమవారం ప్రధాన కార్యాలయం లో బల్దియా కమిషనర్ డా.అశ్విని తా నాజీ వాకడే ను కలిశారు. ఈ సందర్భం గా పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 24-28 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో జరిగిన 13 వ నేషనల్ పారా జూడో పోటీలకు అంధుల పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు జూడో పోటీలకు ఎంపికై అట్టి క్రీడల్లో పాల్గొని 5 గురు విజేతలుగా నిలిచి బంగారు వెండి కంచు పథకాలను సాధించడం జరిగిందని జి.వినోద్ కుమార్ పి.నాగరాజు అనే విద్యార్థులు మే 8-16 వరకు కజకిస్తాన్ దేశం లోని ఆస్తానా లో జరగనున్న ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ సాధించాలనే తపన ఉంటే వైకల్యం అవరోధం కాదని అంధ విద్యార్థుల సంకల్పం గొప్పగా ఉందని అంతర్జాతీయ స్థాయి లో రాణించి నగరానికి వన్నె తీసుకువచ్చారని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం క్రీడల్లో సాధించిన ట్రోఫీ మెడల్స్ ను కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, పాఠశాల కరస్పాండెంట్ నలివేల కళ్యాణి, మేనేజ్మెంట్ సభ్యులు మణిశంకర్ ,అంధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్షిత బ్యూరో:

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి గార్లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైనది.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (103) రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారుఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53దరఖాస్తులు రాగా, డిఆర్డిఓ 3, విద్య శాఖ 6, వ్యవసాయ శాఖ 5 దరఖాస్తులు వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎక్కువగా భూ సమస్యల పై దరఖాస్తుల వచ్చాయని వాటిని వరంగల్ తాసిల్దార్ కు ఎండార్స్ చేస్తూ బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి అనంతరము జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నిన్న జిల్లా కలెక్టర్ల తో సమీక్షించిన తీరును జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## -వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం
## -విద్య వైద్యం ఆర్థిక స్వావలంబనతోనే మహిళా సాధికారత సాధ్యం
## -ఐద్వా రాష్ట్ర నాయకురాలు మచ్చా లక్ష్మి




ఖమ్మం/అక్షిత బ్యూరో :

వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని టిజి ఆర్టిసి బస్ డిపో సమీపంలో గల వెంకట తులసి టవర్స్ లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఖమ్మం గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివిధ సంఘాలు నిర్వహించే పోరాటాలలో మహిళలు పాల్గొని సమస్యల పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు వ్యాపారం క్రీడలు పరిశోధనలు రాజకీయాలు సైన్యం వంటి ప్రధాన రంగాలలో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంటులో చట్టం చేసినప్పటికీ 33% రిజర్వేషన్ అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రోటరీ క్లబ్ ఇన్నర్ విన్ బహునూతల సచి దేవి మాట్లాడుతూ సమాజంలో లింగ సమానత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళలపై అణచివేత వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజా సంఘాలు సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కవి రచయిత వికాస వేదిక ఉపాధ్యక్షురాలు కాలంగి వసంత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో సమాజం బాగుపడుతుందన్నారు. వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళ ప్రగతికి మనందరం సహకరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.ఈ బాధ్యతను ప్రతి ఒక్కరు గుర్తెరిగి నడుచుకోవాలని కోరారు. యువ కవి గుడిసె రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో మహిళలు అన్ని రంగాలలో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ మహిళలపై అణచివేత వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని ఆకాంక్షించారు. వెంకట తులసి టవర్స్ అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళా అభివృద్ధికి కృషి చేయుటలో కొంత లోపం ఉన్నదని ఇంకా సాధికారత సాధించడంలో ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని లోగా ప్రభుత్వాలు ఓ కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. అనంతరం ముదిగొండ మాజీ ఎంపీపీ ఐద్వా రాష్ట్ర నాయకురాలు మచ్చా లక్ష్మి, కవి రచయిత వికాస వేదిక ఉపాధ్యక్షురాలు ఉపాధ్యాయురాలు కాలంగి వసంత కవి రచయిత ఉపాధ్యాయురాలు ఎడవల్లి శైలజ అపార్ట్మెంట్ సభ్యురాలు తాళ్లూరి అనసూయ ఖమ్మం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికురాలు సూరిగంటి ముత్తమ్మ ఉపాధ్యాయురాలు అపార్ట్మెంట్ వాసి కృష్ణ మారుతి కవయిత్రి రచయిత తిరునగిరి సంధ్య రోటరీ క్లబ్ ఇన్నర్ విన్ సామాజిక సేవకురాలు సచ్చి దేవి కోటేశ్వర నాయుడు టీజీ ఆర్టీసీ ఖమ్మం డిపో డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి టీజీ ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ ఉష లను బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట తులసి అపార్ట్మెంట్ సభ్యులు పెరుమాళ్లపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావం ఉంటే ప్రజాదరణ లభిస్తుంది:

జనగామ, అక్షిత ప్రతినిధి:

వృత్తి లోగాని ప్రవృత్తి లో గాని సేవా భావంతో... పని చేస్తే ప్రజాదరణ తప్పక లభిస్తుందని... ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. సోమవారము ఉదయం జనగామ బస్టాండ్ చిన్నగేట్ సమీపంలో డా. రంజిత్ కుమార్, డా. విజ్ఞశ్రీ దంపతులు... నెలకొల్పిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్, నవ్య స్కిన్ క్లినిక్ లను లవకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రి లోని వివిధ విభాగాలను ఐ.ఎం. ఏ నాయకులు డా. సి. హెచ్. రాజమౌళి, డా.పి. సుగునాకర్ రాజు, డా. జి. గోపాల్ రెడ్డి, డా. ఎల్. లక్ష్మీనారాయణ నాయక్, డా . జే. బాలాజీ, డా. విజయలక్ష్మి, లయన్స్ నాయకులు కన్న పరశురాములుగౌడ్, సి హెచ్. రవీందర్ రెడ్డి లు ప్రారంభించారు. జనగామ ప్రాంతంలో నరాల (న్యూరో) వైద్య నిపుణుడు గా ప్రాచుర్యం పొందిన డా. రంజిత్ స్వయంగా స్థాపించిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్ విశేష ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ... కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు డా. దంపతులను అభినందించారు.



# ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలకు సమాన న్యాయం

## పార్టీకోసం కష్టపడ్డవారికి సరైన గుర్తింపు, గౌరవం

### హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం చిరంజీవి



హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పట్ల హర్షంవ్యక్తం చేస్తూ హుజూర్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం చిరంజీవి ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేదిగా ఉందని అన్నరు. ఎమ్మెల్సీల విషయంలో సామాజిక న్యాయం పాటించి పార్టీ కోసం పనిచేసిన వారికి ఉద్యమ కారులకు, మహిళలకు సరైనగుర్తింపునిచ్చిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల కంగా పోరాటంచేసి ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి వెన్నుముఖగా ఉండి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో చర్చావేదికలలో పాల్గొని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీకి జీవం పోస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే దయాకర్ అన్నట్లుగా పార్టీఉనికిని రాష్ట్రంలో ఉత్తేజపరిచి రాజ్యాంగపర సిద్ధాంతాల కోసం,రాహుల్ గాంధీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు కష్టపడి 2024 లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వంతుగా ఎమ్మెల్యే సీటును కూడావదులుకొని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నించిన అద్దంకి దయాకర్ ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా అవకాశ ఇవ్వడం తో పార్టీ తన చిత్తశుద్దిని తెలియ పరిచిందని,ఈ నియామకంతో కాంగ్రెస్ పార్టీ పక్షాన పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటి కైనా పార్టీ గుర్తించి వారి వెన్నంటే ఉంటుందని పార్టీ కోసం పనిచేసే నాయకులకి కార్యకర్తలకు బరోసా కల్పించినందని అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం పని చేసి పార్టీ బలోపేతానికి కృషిచేసిన గిరిజన నాయకుడు,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ కు ఎమెల్సీ కల్పించడం పట్ల గిరిజనుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కూడా గిరిజనులు ఈరోజు పార్టీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. మరియు ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్న మహిళా విజయశాంతి (టిఆర్ఎస్) బిఆర్ఎస్ కుటుంబ పాలనలో సరి అయిన గౌరవం దక్కలేదని కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉద్యమకారులకు, మహిళలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్సీగా విజయ శాంతిని ఎంపిక చేయడం కూడా కాంగ్రెస్ పార్టీ అందరి కోసం పనిచేసే పార్టీ అని రాష్ట్ర ప్రజలందరికీ అర్థ మైందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం ప్రజల అందరికీ సరైన న్యాయం అందుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తో దేశ అభివృద్ధి కుంటుపడిందని దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.

# ఏబిఏపి రాష్ట్ర కోశాధికారిగా రంగు ముత్యంరాజు ఎన్నిక

శాలిగౌరారం మార్చి 10 అక్షిత న్యూస్ :



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కోశాధికారిగా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన రంగు ముత్యంరాజు గురుస్వామి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు టివి పుల్లంరాజు ప్రకటించారు.. రంగు ముత్యం రాజు గురుస్వామి ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యత నిర్వహిస్తున్నారు. ముత్యంరాజు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ స్థాపించిన నాటినుండి సంస్థలో పనిచేస్తూ మొదట బ్రాంచ్ అధ్యక్షులుగా, జిల్లా పి ఆర్ ఓ గా, జిల్లా అధ్యక్షులు గా పనిచేశారు. సూర్యాపేట జిల్లాలో పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ధర్మాప్రచార సభ యొక్క ప్రతిష్ట ను ఇనుమడింప చేస్తున్నారు. అయన సేవలను గుర్తించిన జాతీయ అధ్యక్షులు, అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బేతి తీర్మల్ రావు, టి వి పుల్లంరాజు,సిరిశెట్టి రాజేష్ గౌడ్ లు రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను అందరి సహకారంతో పనిచేసి సంస్థ అభివృద్ధి కీ పాటు పడుతమన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతుంది ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ, మంత్రి పదవులలో ముస్లిం మైనార్టీలను విస్మరించటం సరికాదు

### -ఖమ్మం ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మైనార్టీ నేత మహమ్మద్ రసూల్ (రఫీ )

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరిస్తుందని ఖమ్మం పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి మైనార్టీ నేత మొహమ్మద్ రసూల్(రఫీ )ఆరోపించారు. నిన్న ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 14 శాతం ముస్లిం జనాభా ఉన్నా ముస్లింలలో ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఎమ్మెల్సీ సీటు కాని ఒక మంత్రి పదవి మైనార్టీలకు కేటాయించలేదని అన్నారు. లౌకిక పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారు ఉండటం వలనే ముస్లిం మైనార్టీలకు పదవులు దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు.



ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న ముస్లిం మైనార్టీలు ఆలోచించాలని బిజెపి తొత్తులు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని అది గ్రహించాలని అన్నారు. రాబోయే క్యాబినెట్ విస్తరణలో ముస్లిం మైనార్టీ వర్గానికి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీలు విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయాలలో సైతం బాగా వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

### కులాంతర వివాహం చేసుకున్న వారిపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలి

### తెలంగాణ కులాంతర వివాహాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు యేలేటి ఆంజనేయులు

హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :

కులాంతర వివాహం చేసుకున్న వారిపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కులాంతర వివాహాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు యేలేటి ఆంజనేయులు సోమవారం ప్రకటన విడుదల చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన ప్రణయ్,అమృత లు 2018జనవరిలో కులాంతర వివాహం చేసుకొనగా కులాంతర వివాహం చేసుకున్నారనే నెపంతో అమృత తండ్రి సుపారీ గ్యాంగ్ తో 2018 సెప్టెంబర్ 14 న హత్య చేయించడం జరిగినది. నల్గొండ జిల్లా ఎస్సి, ఎస్టీ, రెండో అదనపు సెసన్స్ న్యాయస్థానం హత్య చేసిన, వారి లో ఒకరికి ఉరి శిక్ష,మిగితా ఆరుగురుకి జీవిత ఖైదు విధిండం చాలా సంతోష కరమైన విషయం అన్నారు.కేసు నమోదు చేసినప్పటి నుండి నిందితులకు శిక్ష పడే వరకు కృషి చేసిన పోలీస్ శాఖకు,అధికారులకు



అభినందనలు తెలిపారు.భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కులాంతర వివాహం చేసుకున్న వారిపై దాడులు,హత్యలు జరగకుండా కఠిన మైన చట్టాలు చేసి ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఎండిపోయిన వరి పంటలు...!

## ఎండిన వరి పంటలకు ఎనమరేషన్ చేయించి ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు అందించి: రైతులను ఆదుకోవాలి...!!

## పంటలను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వలన చేతికొచ్చిన వరి పంటలు ఇప్పటికే 40 శాతం పంట పొలాలు ఎండిపోయాయని ఎండిపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ తేదీన స్టేషన్గన్పూర్ కు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు ముందే జిల్లాలో ఉన్న చెరువుల కుంటలను నింపి రైతుల పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు .సోమవారం రోజున జిల్లాలో ఎండిపోయిన వరి పంటల పరిశీలన సందర్భంగా పర్యటనకు బచ్చన్నపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారికి సిపిఎం నాయకులు కార్యకర్తలు బాణ సంచాలు కాల్చి పువ్వులు చల్లి పుష్పగుచ్చంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ద్వారా బచ్చన్నపేట మండలం చిన్న రామ చర్ల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సిపిఎం పార్టీ బృందం సందర్శించి పరిశీలించడం జరిగింది పంటల పరిశీలన అనంతరం పత్రిక విలేకరులతో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... బచ్చన్నపేట మండలం రైతులు వేసిన వరి పంట బోరుబావులలో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత రెండు మూడు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడకపోవడం మూలంగా చెరువులు కుంటలు నీరు లేక బోరుబావులలో నీరు అడుగంటిపోయి పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వ అధికారులకు ముందు చూపు లేక రైతుల పంటలు ఎండుపోతున్నాయి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లను నింపి వాటి ద్వారా చెరువులు కుంటల నింపి ఉంటే రైతులకు ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే చెరువులు కుంటలు నింపకపోవడం మూలంగా రైతులు వేసిన పంటలు ఎండిపోవడం జరిగిందని అన్నారు. ఈ మండలంలో ఇప్పటికే సుమారు రెండు వేల ఎకరాలు పంటలు ఎండిపోయాయని దాదాపు ఎకరానికి రైతులు 30 వేల నుండి 50 వేల వరకు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పూర్తిగా పంటలు ఎండిపోయి రైతులు అప్పులపాలు అవుతున్నారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని వాగ్దానం ఇచ్చి 2 సంవత్సరాలు అవుతున్నా నేటికి హామీ నెరవేర్చాలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16 న స్టేషన్ఘ ఘనపురం పర్యటన లోపే ఎండిన పంటలను ప్రభుత్వ అధికారులు ఎనమరేషన్ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి మిగిలిన వరి పంటలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య , జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్ , మండల ఇంచార్జి సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్ , మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి , మిన్నలాపురం ఎల్లయ్య, అన్నబోయిన రాజు, బైరగొని బలరాములు, పర్వతం నరసింహులు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, మన్నే లక్ష్మి, కల్పన, రామగళ్ళ అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి సుధాకర్, బాల నర్సయ్య, కనకయ్య, అన్నబోయిన శ్రీనివాస్, నాగరాజు, నరసింహస్వామి, మల్లేశం, గంగరబోయిన సమ్మయ్య, మానే పల్లి నిర్మల, గంగరబోయిన బుచ్చమ్మ , శ్రీలత తదితరులు పాల్గొన్నారు.






# సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## -సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని వర్ధంతిని నిర్వహించాలని స్కూళ్లలో కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆమె గొప్ప సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు.సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు.భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు. కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు యంబిసి ఖమ్మం జిల్లా అధ్య క్షులు బాసాటి హనుమంత రావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య జి వెంకన్న రమేష్ సుదర్శన్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి యన్ సుజాత తీగల రాము తదితరులు పాల్గొన్నారు.

# మిలియన్ మార్చ్ కి తరలిన తెలంగాణ ఉద్యమకారులు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

హైదరాబాద్ నడి బొడ్డున గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ మార్చి 10న ఉండగా ఖమ్మం నుండి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో వందల మంది తెలంగాణ ఉద్యమకారులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు చారి ఫక్రుద్దీన్ పద్మ శేఖర్ గజ్జల ఎల్లయ్య అంబాల రామారావు రామస్వామి అశోక్ సింగ్ వీరబాబు కొత్త వెంకట రెడ్డి ఉద్యమకారులు భార్య ర్యాలీతో తరలి వెళ్లారు.



# సావిత్రి పూలేకు ఘన నివాళులు

**మిర్యాలగూడ మార్చి 10 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎస్సి జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమ, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారి సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిమ్లానాయక్, ఉపాధ్యాయులు అలివేలు, నూరి, సునీత, కళ్యాణి, జబీన్, శామ్యూల్, వసంత, శోభ, సత్యం, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ అయ్యే దాకా ఉద్యోగ నియామకాలు ఆపాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కేంద్రంలో బల్దియా ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీల వర్గీకరణ అమలు చేసే వరకు గ్రూప్ 1. గ్రూప్ 2. గ్రూప్,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగ భర్తీ నీ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్షలను ప్రారంభించిన ఎం,ఎస్,పి జాతీయ నేత ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉద్యోగ భర్తీనీ నిలిపివేయాలని గతంలో సుప్రీమ్ కోర్టు ధర్మాసనం తీర్పు ప్రకారం ఎస్సీల వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఎస్సీల వర్గీకరణ లేకుండా ఉద్యోగాల భర్తీ చేసి మాదిగలకు మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ తో తాడో పేడో తేల్చుకుంటమని హెచ్చరిస్తూన్నం. ఈ దీక్ష కార్యక్రమంలో బిర్రు మహేందర్ మాదిగ. వరంగల్ జిల్లా ఇన్చార్జి. జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ. కందికట్ల విజయ్ మాదిగ. తడుగులా విజయ్ మాదిగ గోలి సుధాకర్ మాదిగ. మాసని గోపాల్ మాదిగ. జిల్ల ధర్మయ్య మాదిగ. ఇసంపల్లి రాజు మాదిగ. ప్రవీణ్ మాదిగ. అనిల్ మాదిగ. బిర్రు బిక్షపతి మాదిగ.

# జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కడుకుంట్ల రాంబాబు జన్మదిన సందర్భంగా సోమవారం రోజు తన సహచర మిత్రులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ను వారి కార్యాలయంలో కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. జగదీశ్వర్ గౌడ్ రాంబాబు ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, నవీన్ నేత, కొండ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యానిధికి మైహోం భారీ విరాళం

## కలెక్టర్ విజయేందిర బోయికు చెక్కు అందజేత



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

మహబూబ్ నగర్ విద్యా నిధికి 10 లక్షల రూపాయల భారీ విరాళాన్ని మై హోం గ్రూప్స్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ చింతం , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయికి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. అలాగే మహబూబ్ నగర్ కు చెందిన పురుషోత్తం రెడ్డి కూడా విద్యా నిధికి 5 వేల రూపాయల చెక్కు ను కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాత్రికేయులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యా నిధిని ఈ సంవత్సరం జనవరిలో ప్రారంభించడం జరిగిందని, ఈ విద్యా నిధిని మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ అధికారుల ద్వారానే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ లో విద్యా నిధి, దాని ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్న జిల్లా వాసి, ప్రముఖులు మై హోం అధినేత శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు వారి కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ విద్యా నిధికి ఈ రోజు 10 లక్షల రూపాయల చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గారికి అందజేయడం జరిగిందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాలలో పది కోట్ల రూపాయలను విద్యా నిధికి సమకూర్చేందుకు తాను ప్రయత్నం చేస్తున్నానని ఆయన చెప్పారు. ఈ యొక్క విద్యా నిధి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ఖర్చు చేస్తామని ఆయన చెప్పారు. అలాగే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేవారికి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసి రానున్న విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థులకు హన్వాడ మండలం లోని వేపూర్ నుంచి, అలాగే మహబూబ్ నగర్ మండలం లోని మన్యం కొండ నుంచి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల వరకు విద్యార్థులను తీసుకొచ్చి తిరిగి వారిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న స్థితిమంతులు , విద్యావంతులు మహబూబ్ నగర్ విద్యా నిధికి విరివిరిగా విరాళాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, మాజీ కౌన్సిలర్ శంకర్, ఎం.ప్రవీణ్ కుమార్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో రాయల్ పికల్స్ స్టాల్ ప్రారంభించిన తంబూరి దయాకర్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరం బ్యాంకు కాలనీ బైపాస్ రోడ్డు లో రాయల్ పికల్స్ స్టాల్ ని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకురాలు రాయల కృష్ణవేణి ని అభినందించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖమ్మం నుంచి వెజ్ నాన్ వెజ్ పచ్చళ్ళు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అనేక బ్రాంచీలు స్థాపించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు రవి కిరణ్ పికెల్స్ స్టాల్ సందర్శించి కృష్ణవేణి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయల కృష్ణవేణి రామకృష్ణ ఖమ్మం నగర కార్పొరేటర్లు మోతారపు శ్రావణి -సుధాకర్ మిక్కిలినేని మంజుల - నరేందర్ జొన్నలగడ్డ రవి కుమార్ పోపూరి వాణి మాట్టూరి వెంకటేశ్వర్లు గుర్రం జగన్నాధం రమేష్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు నాగపురి విద్యార్థి ఎంపిక

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 29 నుండి బీహార్ రాష్ట్రంలో జరగబోయే 39వ జూనియర్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు, చేర్యాల మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తుమ్మ బాలు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె ఐలయ్య మరియు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పద్మ, నిరుపమ, విజయ్ కుమార్,మనోజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, మాధవి, యాదగిరి, స్వర్ణ కుమార్, కనక లింగం, రాజేశ్వరి, ఫహీం సుల్తానా,ఉమర్, స్వామి, తదితరులు విద్యార్థి బాలును అభినందించారు.

